epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా
Telugu News
Channel

సంపుటి : 01 | సంచిక : 83 | శుక్రవారం | 02.08.2024





# ఖాకీ వర్సెస్ గులాబీ

అసెంబ్లీలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునితారెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టింది. ఆందోళనలో భాగంగా గురువారం జనగామ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ లీడర్లు సీఎం దిష్టిబొమ్మను దహనం చేసేందుకు సిద్ధమయ్యారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘటనలో పలువరికి స్వల్ప గాయాలయ్యాయి.

*- జనగామ, మన చౌరాస్తా ప్రతినిధి*

## రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై
# నిరసన జ్వాల

- పలు చోట్ల సీఎం దిష్టిబొమ్మ దహనం
- జనగామలో అడ్డుకున్న పోలీసులు
- బీఆర్ఎస్ లీడర్లు, పోలీసుల మధ్య తోపులాట
- పలువురికి స్వల్ప గాయాలు

2లో..



## రైతు రుణమాఫీకి కట్టుదిట్టమైన చర్యలు

3

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా



## నాటిన మొక్కలను సంరక్షించాలి

3

- అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్



## భగీరథ నీళ్ల కోసం గ్రామస్తుల నిరసన

2

- మద్దతు తెలిపిన బీజేపీ నేతలు



నర్మెటలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


మద్దూరులో...


చేర్యాల మండల కేంద్రంలో...

## రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై

# నిరసన జ్వాల

- పలు చోట్ల సీఎం దిష్టిబొమ్మ దహనం
- జనగామలో అడ్డుకున్న పోలీసులు
- బీఆర్ఎస్ లీడర్లు, పోలీసుల మధ్య తోపులాట
- పలువురికి స్వల్ప గాయాలు

మన చౌరాస్తా, నెట్ వర్క్ : బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపట్టింది. ఆందోళనలో భాగంగా బచ్చన్నపేట, నర్మెట, తరిగొప్పుల, దూళ్మిట్ట, చేర్యాల, మద్దూరులో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. ఇక జనగామలో నిర్వహించిన ఆందోళనలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ నేతలు సీఎం దిష్టిబొమ్మ దహనం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకుని భగ్నం చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగి పలువురికి స్వల్ప గాయాలయ్యాయి.


జనగామ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నేతల ర్యాలీ


బచ్చన్నపేట మండల కేంద్రంలో...


దూళ్మిట్టలో..

Local News



# రుణమాఫీకి కట్టుదిట్టమైన చర్యలు

## జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

**జనగామ, మన చౌరాస్తా :** రైతు రుణమాఫీలో భాగంగా మొదటి విడత లక్ష రూపాయలు, రెండో విడత లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు ప్రభుత్వం విడుదల చేసిన నిధులు చేరడంతో పాటు రుణమాఫీ ఫలాలు ప్రతి రైతుకు అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ రిజ్వానా బాషా షేక్ తెలిపారు. జిల్లాలో రుణ మాఫీ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా కలెక్టరేట్లో టోల్ ఫ్రీ నెంబర్ 7569186567ను సైతం ఏర్పాటు చేసామన్నారు. అలాగే రుణమాఫీపై రైతుల సందేహాలను ఎప్పటికప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా అధికారులు నివృత్తి పరుస్తూ, ప్రభుత్వ నిబంధనలు తెలియజేస్తూ రుణ మాఫీ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9వ తేదీ వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలుతో వడ్డీ కలిపి 2 లక్షల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందన్నారు. రైతు కుటుంబం తీసుకున్న రుణంలో రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉంటే ఆ కుటుంబంలోని మహిళ పేరుపై తీసుకున్న రుణం రుణ మాఫీ నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో కొందరికి రుణమాఫీ కాకపోవడానికి అధికారులు పలు కారణాలను గుర్తించగా అందులో టు బి ప్రాసెస్డ్, ఇన్వాలిడ్ ఆధార్, నో డేటా ఫౌండ్, ఆధార్ పేరు బ్యాంకులో ఖాతా పేరు వేరుగా ఉండటం, కుటుంబ సభ్యుల నిర్ధారణ, బ్యాంకులో సాంకేతికపరంగా సమస్యలు, రైతు మరణించి ఉంటే, ఆధార్ నెంబర్ తప్పుగా ఉండటం, సగమే రుణమాఫీ కావడం, పట్టా పాస్ బుక్కు లేనివారు వంటి పలు కారణాలచే కొందరికి రుణమాఫీ ఆగిపోవడం జరిగిందన్నారు. వివిధ కారణాలతో రుణమాఫీ పొందని వారు తమ ఆధార్ జిరాక్స్ , లోన్ అకౌంట్ పాస్ బుక్, పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ ప్రతులతో సంబంధిత వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులకు దరఖాస్తు అందించాలన్నారు.



# మానవళి మనుగడకు చెట్లు మెట్లలాంటివి

## చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపారాణి

**చేర్యాల, మన చౌరాస్తా :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపరాణి అన్నారు. వన మహోత్సవం భాగంగా గురువారం చేర్యాల మున్సిపాలిటీలోని పలు వార్డులలో ఇంటిఇంటికి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వరూపరాణి మాట్లాడుతూ... మానవళి మనుగడకు చెట్లు మెట్లలాంటివని, వృక్షాలను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయన్నారు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత అందరిపై ఉందన్నారు. మొక్కల పెంపకంతో వాతావరణంలో కాలుష్యం తగ్గి అందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. చేర్యాలను హరిత వనంగా మార్చాలని కోరారు. మొక్కలు నాటితేనే సకాలంలో వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఈ వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ ఆరు మొక్కలు నాటాలని కోరారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు చెవిటి లింగం, ఆడెపు నరేందర్, మున్సిపాలిటీ మేనేజర్ ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

చేర్యాల, మన చౌరాస్తా : చేర్యాల మున్సిపాలిటీలోని 1, 2, 3, 11 అంగన్‌వాడీ కేంద్రల్లో తల్లిపాల వారోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు గురువారం గర్భిణులు, కిషోర బాలికలతో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపరాణి హాజరై మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు అందించడంతో వ్యాధినిరోధకంగా పని చేస్తుందని, 6 నెలల వరకు బిడ్డకు తల్లి పాలు అందించడం ఎంతో శ్రేయస్కరం అన్నారు. నవజాత శిశువులకు తల్లిపాలు అమృతతుల్యమైనవని, పకృతి ప్రసాదించిన అత్యుత్తమ పౌష్టికాహారం తల్లిపాలే అని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగమణి, హెల్త్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎం అమృత, అంగన్‌వాడీ టీచర్లు వీరమణి, స్వరూప, రేణుక, శోభ, కృష్ణవేణి పాల్గొన్నారు.



# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

జనగామ, మన చౌరాస్తా : వనమహోత్సవంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)పింకేశ్ కుమార్ అధికారులకు సూచించారు. గురువారం వనమహోత్సవం సందర్భంగా జనగామ పట్టణంలోని 2వ వార్డులో ఉన్న బతుకమ్మ కుంటను సందర్శించి మున్సిపల్ చైర్మన్ పోకల జమునతో కలసి మొక్కలును నాటారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా కేంద్రానికి బతుకమ్మ కుంట తలమానికంగా నిలుస్తున్నదని, ప్రకృతి ఒడిలో అహ్లాదకరంగా చక్కని వాతావరణంతో పర్యాటకులను ఆకర్షిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

**చేర్యాల, మన చౌరాస్తా :** గంజాయి విక్రయిస్తున్న ఓ యువకుడిని చేర్యాల పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ దామోదర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లా బచ్చన్నపేట గ్రామానికి చెందిన కొల్లూరి సంజీవ్ కుమార్ అనే వ్యక్తి చేర్యాల, బచ్చన్నపేట మండలాల పరిధిలో గంజాయి విక్రయిస్తుండడంతో అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ముఖ్యంగా యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదని సూచించారు. గంజాయి ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# సుప్రీం కోర్టు తీర్పుపై హర్షం



**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** దశాబ్దాల పోరాటం కారణంగా సుప్రీం కోర్టు తీర్పు రావడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత కడారి నాగేశ్వర రావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ... ఎస్సీల వర్గీకరణ డిమాండ్ ఆచరణకి వచ్చినందుకు అభినందనీయమని అన్నారు. ఎస్సీ, ఎస్టీలో ఉపకులాల వర్గీకరణ సాధ్యమైన అన్న అంశంపై విచారణ జరిపిన ధర్మ స్థానం కీలక తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. వర్గీకరణ పట్ల హర్షం వ్యక్తమవుతోంది తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా దళితున్ని ఎస్సి కులానికి చెందిన వారిని ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో అత్యధికంగా దళితులు ఉన్న కూడా ఎక్కడ కూడా ఎంపీ సీట్లు దక్కలేదని ఇప్పటికైనా ఎస్సీలకు పెద్దపీట వేయాలని ఆయన కోరారు.



## దళిత నేతల ఆరెస్టు అప్రజాస్వామికం

**జనగామ, మన చౌరాస్తా :** రాష్ట్ర ప్రభుత్వం దళితులను అణిచివేయాలనే ఒక కుట్ర దళిత బంధు సాధన సమితి పేరుతో తమను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి ఊడుగుల నర్సింహులు అన్నారు. గురువారం దళిత బంధు సాధన సమితి పేరుతో నర్సింహులుతో పాటు పట్టణానికి చెందిన బీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పసుల ఏబేలు, కేవీపీఎస్ జనగామ జిల్లా కార్యదర్శి అధ్యక్షుడు బోట్ల శేఖర్, బీఆర్ఎస్ లీడర్ తిప్పారపు విజయ్‌కుమార్ ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ తమ ప్రమేయం లేకుండా దళిత బంధు సాధన సమితి పేర్లు నమోదు చేసి, కావాలని అరెస్టు చేయడం సరి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ఇలాంటి కుట్ర పూరిత చర్యలు మానుకోవాలన్నారు.

## భగీరథ నీళ్ల కోసం నిరసన

**చేర్యాల, మన చౌరాస్తా :** కొన్ని రోజులుగా తాము నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నామని కిష్టంపేట గ్రామానికి చెందిన మహిళలు గురువారం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. మండలంలోని కిష్టంపేట గ్రామంలో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీళ్ల సరఫరా నిలిచిపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అధికారుల నిర్లక్ష్యంపై ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. సమాచారం తెలుసుకున్న బీజేపీ మండల ఉపాధ్యక్షుడు మద్దికుంట కరుణాకర్ మహిళలతో మద్దతు తెలిపారు. సమస్యను అధికారులు, జీపీ పాలకవర్గానికి చెప్పినా పట్టించుకోలేదని మహిళలు వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ ఊరికి మిషన్ భగీరథ నీళ్లు అందించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ మహిళలు, బీజేపీ నాయకులు ఆకుల పాండు, కొట్టాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.





## యువత దేశానికి పట్టుకొమ్మలు

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాలలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్థులకు యాంటీ డ్రగ్స్, యాంటీ ర్యాగింగ్ పై గురువారం సీఐ ఎల్ శ్రీను, ఎస్ఐ దామోదర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను, ఎస్ఐ దామోదర్ డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని సూచించారు. విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థుల గురించి హితవు పలికారు. ఎలాంటి పదార్థాలు డ్రగ్స్ కిందకి వస్తాయి వాటికి విద్యార్థులు ఏ విధంగా ఆకర్షితులు అవుతారు అనే అంశాల గురించి విపులంగా వివరించారు. యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసిన పోలీసులకు సమాచారం అందివాలని అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరంగా ఎలాంటి శిక్షలు ఉంటాయో వివరించారు. విద్యార్థులందరూ తమ తోటి విద్యార్థులతో సోదరభావంతో మెలగాలని, సత్సంబంధాలు ఏర్పరచుకోవాలని తెలిపారు. అదేవిధంగా లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయరాదని డ్రైవింగ్ చేస్తున్నప్పుడు పాటించవలసిన రహదారి నియమ నిబంధనలను విద్యార్థులకు వివరణాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన కల్లు కోసం ఈత మొక్కలు నాటలి

**చేర్యాల, మన చౌరాస్తా :** స్వచ్ఛమైన కల్లు కోసం ఈత మొక్కలు నాటాలని ఎక్సైజ్ ఎస్ఐ సురేష్ కుమార్ తెలిపారు. గురువారం చిట్యాల గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామ చెరువు కట్టపై ఈత మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులవృత్తులతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం అన్ని గ్రామాలల్లో తాటి, ఈత, డైమండ్ చెట్లను నాటలని తెలిపారు. ఈత వనం సాగు చేపట్టే మంచి ఫలితాలు పొందుతున్నారని, సూక్ష్మ, సేద్యం పద్ధతిలో చేపట్టిన సాగు తక్కువ కాలంలోనే గీత కార్మికులు ఈత నీర ఉత్పత్తి చేస్తూ ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి లోకేష్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, బస్వరాజు యాదయ్య, గౌడ సంఘం సభ్యులు అకుల కనకయ్య, జంపయ్య, సత్తయ్య, శ్రీనివాస్, రమేశ్, అగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు పాల్గొన్నారు.



## మాజీ కౌన్సిలర్‌కు జంగా పరామర్శ

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్ ఎండి అన్వర్‌ను తెలంగాణ ఆయిల్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి గురువారం పరామర్శించారు. అన్వర్ కాలుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ ఇటీవల ఆపరేషన్ చేయించుకున్నారు. విషయం తెలిసిన జంగా ఆయనను పరామర్శించారు. జంగా వెంట మాజీ మున్సిపాలిటీ చైర్మన్లు వేమళ్ల సత్యనారాయణరెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, ఎన్ఎస్‌యూఐ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు జక్కుల వేణుమావధవ్, మాజీ కౌన్సిలర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.



## సీఎంను కలిసిన కడియం

**హైదరాబాద్, మన చౌరాస్తా :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో మంత్రి దామోదర రాజనర్సింహతో కలసి మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి, స్వీట్స్ తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇతర శాసనసభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ ఎమ్మెల్యేకు చేనేత సమస్యలపై వినతి

హైదరాబాద్, మన చౌరాస్తా : పద్మ వంశీ చేనేత సహకార సంఘం ఎల్లంల ఆధ్వర్యంలో చేనేత కార్మికుల సమస్యలపై నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతి పత్రం అందజేశారు. చేనేత సమస్యలు తనకు తెలుసునని సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు. చేనేత కార్మికుల రుణమాఫీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లాలని వారు కోరారు.



## ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా పావని

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ చేసిన ప్రిన్సిపాల్స్ బదిలీలో భాగంగా జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నాముని పావని కుమారి నూతన ప్రిన్సిపాల్ గా భాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ కళాశాల అధ్యాపక బృందం ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపాల్ పావని కుమారి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల లో పేద విద్యార్థులు చదువుతున్నారని, వారి భవిష్యత్ తీర్చిదిద్దే భాధ్యత అధ్యాపకులపైన ఉందని అన్నారు.

# అదరగొట్టిన మిల్కీ బ్యూటీ

**మన చౌరాస్తా, సినిమా :** టాలీవుడ్ హీరోయిన్ తమన్నా ప్రస్తుతం చేతినిండా ప్రాజెక్టులతో చాలా బిజీగా ఉంటుంది. తెలుగుతోపాటు అటు హిందీలోనూ వరుస ఆఫర్స్ అందుకుంటుంది. వెండితెరపైనే కాకుండా ఓటీటీలోనూ సత్తా చాటుతుంది. ఓ వైపు కథానాయికగా.. మరోవైపు లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతోపాటు వెబ్ సిరీస్ అంటూ తెగ హడావిడి చేస్తున్న తమన్నా.. ఇప్పుడు మరోసారి స్పెషల్ సాంగ్ అదరగొట్టేసింది. ఇన్నాళ్లు తెలుగులో పలు సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ ద్వారా అలరించిన తమన్నా.. కేజీఎఫ్, జైలర్ వంటి హిట్ చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్ అదరగొట్టింది. ఇప్పుడు బాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ మూవీ స్త్రీ 2లో మిల్కీబ్యూటీ గెస్ట్ అప్పీరియన్స్ ఇచ్చింది. తాజాగా స్త్రీ 2 నుంచి తమన్నా స్పెషల్ సాంగ్ రిలీజ్ చేయగా.. అందరి దృష్టిని ఆకర్షించింది. ఇందులో తమన్నా డాన్స్ చూసి అడియన్స్ ఫిదా అవుతున్నారు. బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్, రాజ్‌కుమార్ రావ్, అపరశక్తి ఖురానా, అభిషేక్ బెనర్జీ, పంకజ్ త్రిపాఠి ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రం ఆగస్ట్ 15న విడుదల కానుంది. 2018లో వచ్చిన సూపర్ హిట్ స్త్రీ సినిమాకు సీక్వెల్ గా ఈ మూవీని రూపొందించారు. స్త్రీ సినిమాలో బీటౌన్ బ్యూటీ నోరా ఫతేహి స్పెషల్ సాంగ్ చేయగా.. ఇప్పుడు ఆ సీక్వెల్‌లో తమన్నా భాటియాకు అవకాశం వచ్చింది. అమర్ కౌశిక్ 'స్త్రీ 2' చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి దినేష్ విజన్ నిర్మాతగా వ్యవహరించగా.. కొన్ని రోజులుగా ప్రమోషన్స్ భారీగా జరుగుతున్నాయి. ఆరేళ్ల క్రితం స్త్రీ సినిమా సూపర్ హిట్ కావడంతో స్త్రీ 2పై మరింత హైప్ పెరిగింది. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, ట్రైలర్ మూవీపై మరిన్ని అంచనాలు పెంచగా.. ఇప్పుడు విడుదలైన స్పెషల్ సాంగ్ ఆకట్టుకుంటుంది. యూట్యూబ్ లో మిలియన్స్ కొద్దీ వ్యూస్ రాబట్టింది. గతంలో జైలర్ సినిమాలోని తమన్నా చేసిన కావాలయ్యా పాట కూడా సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే.

vishwatejam.com

# విశ్వతేజం

సమస్త సమాచారం మీ గుప్పిట్లో..

vishwatejam.com

విశ్వతేజం

సమస్త సమాచారం మీ గుప్పిట్లో..

vishwatejam.com

విశ్వతేజం

సమస్త సమాచారం మీ గుప్పిట్లో..

మన చౌరాస్తా

The Complete News way

## ఆగస్టు 31లోగా

## సీఎంఆర్‌ను పూర్తి చేయాలి